# సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 శుక్రవారం 22 మే 2026


## ప్రొఫెసర్ నీ ప్రొఫెషన్ మరచి... పవన్ పై వ్యాఖ్యలా..!!

ఆంధ్ర అభివృద్ధి కోసం పవన్ ఢిల్లీ వెళితే.... మీరు వక్రీకరిస్తారా.

పవన్ పంచాయత్ పాలన తీరుపై 19 జాతీయ అవార్డులు వచ్చాయి.

మీ జగన్ కు 36 ఆర్థిక కేసుల్లో జగన్ ముద్దాయిగా ఉన్నాడని గుర్తుంచుకోండి.

ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు అనాలోచితంగా చేసిన వ్యాఖ్యలను ఖండించిన జనసేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్.

కదిరి మే 21 సీమ వార్త.



రాజకీయ విశేషకులుగా కాకుండా ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు వైసీపీ పార్టీ కోవర్ట్ గా పవన్ కళ్యాణ్ ఢిల్లీకి వెళ్లి జగన్ మోహన్ రెడ్డిని జైల్లో పెట్టాలని అడిగారని అందుకు ఆయన వారిస్తూ జగన్ రెడ్డి మనకు శాశ్వత మిత్రుడు అని తెలుగు దేశం పార్టీ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు రాజకీయ మిత్రుడు మాత్రమే అన్నట్లుగా అబద్ధాలను అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు.ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు జగన్ రెడ్డి కి పవన్ కళ్యాణ్ కి నక్కకు నాగ లోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందని దేశం కోసం , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రం పెద్దలు శ్రీ అమిత్ షా ని కలసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలని అడిగిన స్వభావం ఆయనది. అందులో భాగంగానే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి , అటవీ శాఖ మంత్రిగా ఆయన పని తీరును మెచ్చుకుంటూ కేంద్రం 19 జాతీయ వార్డులలో సత్కరించింది.ఇక జగన్ రెడ్డి ఈరోజు కాకపోయినా రేపటి రోజైనా జైలుకు వెళ్ళడం ఖాయం. గతంలో ఇదే జగన్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు ఎందుకు వెళ్ళారో కూడా మీడియా ముఖంగా చెప్పలేని దుస్థితి అందుకు కారణం 36 దేశ ద్రోహం , ఆర్థిక కేసుల్లో-నా1 ముద్దాయి అందుకే కేంద్ర పెద్దల వద్ద అవినీతి కేసుల్లో తప్పించుకోవడం కోసం కాళ్లు మొక్కడం జగన్ రెడ్డికి అలవాటు కావచ్చేమో కానీ పవన్ కళ్యాణ్ కి ఆ పరిస్థితి లేదు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కూటమి సారథ్యంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న తీరు నచ్చని వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు జగన్ రెడ్డి ఇలా కొత్త డ్రామాకు తెరలేపడం జనసేన పార్టీ నాయకులకు , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు కొత్తేమీ కాదు. ప్రొఫెసర్ ముసుగులో మీరు నోటికి వచ్చినట్లు అవస్తవాలను మాట్లాడితే సహించేది లేదని కదిరి జనసేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది రవీంద్ర, నాయకులు రవికుమార్, లక్ష్మణ్, ఇర్ఫాన్, రాజేంద్ర ప్రసాద్, తుమ్మల రవీంద్ర, రామచంద్ర, అశోక్ కుమార్, సురేష్,రాజశేఖర్, రామ్మోహన్,సోమ శేఖర్ , సాయి కుమార్ తదితరుల పాల్గొన్నారు.

## కరోనా కాలంలో... ప్రశ్నించిన వారిపై

# "పంకా" నేతలు పగ సాధించారు.

.....పీపీఈ కిట్లు అడిగినందుకు డా.సుధాకర్ ను వేధించి చంపారు

....వైసీపీ దళిత వ్యతిరేక పార్టీ అన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

....రామగిరి ఎస్సీ కాలనీలో డా.సుధాకర్ సంస్మరణార్థం కొవ్వొత్తుల ర్యాలీ

....దళితుల ఆత్మగౌరవం, సంరక్షణ కూటమి పాలనలో ఉంటుందన్న సునీత

రామగిరి మే 21 సీమ వార్త.

కరోనా సమయంలో పీపీఈ కిట్లు లేవని చెప్పినందుకు ఒక దళిత వైద్యున్ని వెంటాడి వేటాడి చంపిన సంఘటన ప్రజలెవరు మర్చిపోలేదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో డాక్టర్ సుధాకర్ సంస్మరణార్థం కార్యక్రమం నిర్వహించారు. 2021 మే 21న డాక్టర్ సుధాకర్ మరణించిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఎస్సీ కాలనీ వాసులతో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కరోనా తాండవిస్తున్న సమయంలో చాలా మందికి సరైన వైద్య సదుపాయాలు లేక చనిపోయారన్నారు. చివరకు వైద్యులకు పీపీఈ కిట్లు, మాస్కులు లేని దుస్థితిని డాక్టర్ సుధాకర్ ప్రశ్నించారన్నారు. అయితే ఓర్చుకోలేని అప్పటి వైసీపీ ప్రభుత్వం సస్పెండ్ చేస్తే.. వైసీపీ నాయకులు సోషల్ మీడియాతో పాటు ఆయన్ని నేరుగా వేధింపులకు గురి చేశారన్నారు. ఆయన గొంతు నొక్కాలన్న ఉద్దేశ్యంతో అరెస్టు చేసి అవమానించారన్నారు. ఆ ఆవేదనతో ఆయన కుంగిపోయి మరణించారన్నారు. డాక్టర్ సుధాకర్ మరణం వైసీపీ ప్రభుత్వం చేయించిన హత్యగా భావించాల్సి ఉంటుందన్నారు. ఆ ప్రభుత్వంలో ప్రశ్నించే వారిని ఎలా - మిగతా3లో





## ఒక నెల.. ఒక గ్రామం.. నాలుగు విజిట్ లు..!!

.....రాగులపాడులో ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు కార్యక్రమం

.....పాల్గొన్న జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

.....సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : జాయింట్ కలెక్టర్



## అర్హులకు విరివిగా

# రుణాలు అందించాలి

అనంత జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకర్ల సమావేశం.

అర్హత ఉన్నవారికి రుణాల మంజూరులో నిర్లక్ష్యం వహిస్తే బ్యాంకర్లపై కఠిన చర్యలు.

100%లక్ష్యసాధన జరగాలి.....జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్.

అనంతపురము, మే 21: సీమ వార్త

అర్హులైన లబ్ధిదారులకు వివిధ ప్రభుత్వ పథకాల పై బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించి వారి ఆర్థిక పురోగతికి తోడ్పాటు అందించాలని , అలాగే 100% లక్ష్యసాధన జరగాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం మరియు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం (బ్యాంకర్ల సమావేశం )జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలులో బ్యాంకర్ల పాత్ర ఎంతో కీలక మైనదన్నారు. పథకాల లక్ష్యసాధనకు బ్యాంకర్లు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా అర్హత కలిగిన లబ్దిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేటాయించిన రుణాల లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిస్థాయిలో ఖచ్చితంగా చేరుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సూచించారు. ఆయా ప్రభుత్వ పథకాలకు సంబంధించి రుణాలమంజూరులో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు - మిగతా3లో



## బాలల హక్కుల పరిరక్షణకు సమిష్టిగా కృషి చేద్దాం

.....రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు

.....జిల్లాను బాలల సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి




పుట్టపర్తి, మే 21 సీమ వార్త

గురువారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలు నందు శ్రీ సత్యసాయి జిల్లాను బాలల సమస్యలు లేని ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా. శ్రీనివాసమూర్తి, శ్రీమతి వెంకట పద్మలత పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ నందు ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా బాలల హక్కుల పరిరక్షణపై ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. - మిగతా3లో

# బ్రహ్మసముద్రం గ్రామంలో రెవిన్యూ సమస్యల పరిష్కారం

**సోమందేపల్లి మే 21 సీమ వార్త**

మండల కేంద్రంలోని బ్రహ్మసముద్రం గ్రామంలో సచివాలయంలో గురువారం తహసీల్దార్ మారుతి ప్రసాద్ అధ్యక్షుతన రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నిర్వహించనున్న" ఒక నెలలో ఒక గ్రామంలో 4 పర్యాయాలు సందర్శన కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమంల 23 మంది రైతులకు 1దీ లు మంజూరు చేశారు. గ్రామంలో రైతులు వివిధ భూ సమస్యలను అర్జీల రూపంలో ఇచ్చారు. తహసీల్దార్ వీఆర్ఓ కు తగిన సూచనలు ఇస్తూ అప్పటికప్పుడు సమస్యలను పరిష్కారించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ "రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నెలలో ఒక గ్రామాన్ని 4 సార్లు సందర్శన అనే అంశం ప్రధానంగా క్షేత్రస్థాయిలో పాలనను ప్రజలకు చేరువ చేయడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి సవితమ్మ ఏర్పాటు చేసిన కార్యక్రమమని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఇందులో బాగంగా మండలంలోని రెవెన్యూ అధికారులు తహసీల్దార్లు మరియు సిబ్బంది నెలకు ఒక గ్రామాన్ని కనీసం నాలుగుసార్లు సందర్శించి ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కార మార్గాలు చూపుతున్నారని తెలియజేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ "ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి భూ సమస్యలు అయిన తగిన ఆధారాలతో వస్తే అప్పటికప్పుడు పరిష్కారం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప, తెదేపా నాయకులు అది,జనసేన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో దళితులకు ఆత్మగౌరవం, సంరక్షణ – పరిటాల సునీత

- పీపీఈ కిట్లు అడిగినందుకు డా.సుధాకర్ ను వేధించి చంపారు
- వైసీపీ దళిత వ్యతిరేక పార్టీ అన్న ఎమ్మెల్యే పరిటాల సునీత
- రామగిరి ఎస్సీ కాలనీలో డా.సుధాకర్ సంస్మరణార్థం కొవ్వొత్తుల ర్యాలీ





**ధర్మవరం రూరల్ మే 21 సీమవార్త :**

కరోనా సమయంలో పీపీఈ కిట్లు లేవని చెప్పినందుకు ఒక దళిత వైద్యున్ని వెంటాడి వేటాడి చంపిన సంఘటన ప్రజలెవరు మర్చిపోలేదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో డాక్టర్ సుధాకర్ సంస్మరణార్థం కార్యక్రమం నిర్వహించారు. 2021 మే 21న డాక్టర్ సుధాకర్ మరణించిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఎస్సీ కాలనీ వాసులతో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కరోనా తాండవిస్తున్న సమయంలో చాలా మందికి సరైన వైద్య సదుపాయాలు లేక చనిపోయారన్నారు. చివరకు వైద్యులకు పీపీఈ కిట్లు, మాస్కులు లేని దుస్థితిని డాక్టర్ సుధాకర్ ప్రశ్నించారన్నారు. అయితే ఓర్చుకోలేని అప్పటి వైసీపీ ప్రభుత్వం సస్పెండ్ చేస్తే.. వైసీపీ నాయకులు సోషల్ మీడియాతో పాటు ఆయన్ని నేరుగా వేధింపులకు గురి చేశారన్నారు. ఆయన గొంతు నొక్కాలన్న ఉద్దేశ్యంతో అరెస్టు చేసి అవమానించారన్నారు. ఆ ఆవేదనతో ఆయన కుంగిపోయి మరణించారన్నారు. డాక్టర్ సుధాకర్ మరణం వైసీపీ ప్రభుత్వం చేయించిన హత్యగా భావించాల్సి ఉంటుందన్నారు. ఆ ప్రభుత్వంలో ప్రశ్నించే వారిని ఎలా వేధిస్తారని చెప్పేందుకు సుధాకర్ మరణం సాక్ష్యంగా నిలిచిందన్నారు. కేవలం ఒక్క సుధాకర్ మాత్రమే కాకుండా ఎంతో మంది దళితుల్ని పొట్టన పెట్టుకున్నారన్నారు. వందలాది మంది పై దాడులు, అకృత్యాలు జరిగాయన్నారు. అందుకే 2024ఎన్నికల్లో ఎస్సీలంతా వైసీపీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. దళితులకు ఆత్మగౌరవం, సంరక్షణ కూటమి పాలనలో ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# ధర్మవరం, పెనుకొండ లో మంత్రి పర్యటన

**ధర్మవరం రూరల్ మే 21 సీమవార్త :**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ , వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్, మే 22 మరియు 23 తేదీల్లో ధర్మవరం మరియు పెనుకొండ ప్రాంతాల్లో పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు. మాట్లాడుతూ ఈ పర్యటనలో భాగంగా సంక్షేమ కార్యక్రమాలు, అధికారులతో సమీక్షా సమావేశాలు, బీజేపీ ప్రశిక్షణా కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు వివరించింది. శుక్రవారం ఉదయం 10:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తారు అని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.అనంతరం ఉదయం 11:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఏ పి టి ఐ డి సి ఓ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొంటారు అని తెలిపారు. గృహ నిర్మాణ ప్రాజెక్టుల పురోగతి, లబ్ధిదారులకు అందుతున్న సదుపాయాలు మరియు పనుల వేగవంతంపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. తర్వాత మధ్యాహ్నం 12:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఏపీఎస్పీడీసీఎల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొని విద్యుత్ సరఫరా, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్ సమస్యల పరిష్కారంపై అధికారులకు దిశానిర్దేశం చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం మధ్యాహ్నం 1:00 గంటల నుండి ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు మంత్రి అందుబాటులో ఉంటారు అని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అదేవిధంగా శనివారం ఉదయం 11:00 గంటలకు పెను కొండ పట్టణం, రొద్దం రోడ్డులోని సాయిగీతా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బీజేపీ ప్రశిక్షణా కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు పాల్గొంటారు అని తెలిపారు. కావున మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు.



## జాతీయ హ్రస్వ దృష్టి వారోత్సవాలు

**రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ ఎస్.నరసింహులు**

**ధర్మవరం రూరల్ మే 21 సీమవార్త :**




చక్కటి కంటిచూపుతోనే చక్కటి విద్య లభ్యమవుతుందని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు జాతీయహర్స్వ దిష్టి వారోత్సవాల గూర్చి వారి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ దృష్టి అనేది ఒక విధమైన దృష్టిలోపము అని ఈ లోపం ఉన్నవారికి దూరపు వస్తువులు స్పష్టంగా కనిపించని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు బోటుపైన అక్షరాలు కనపడవు అని తెలిపారు. ఈ దృష్టిలోపము ముఖ్య కారణము పుట్టుకలో వచ్చే కంటి పరిమాణము కొంతవరకు తల్లిదండ్రుల నుండి వచ్చే జన్యువులు కారణమని తెలిపారు. ఈమధ్య కాలంలో టీవీ, సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగించడం వలన దృష్టిలోపములు అధికమవుతున్నాయని తెలిపారు. కావున తల్లిదండ్రులు గాని ఉపాధ్యాయులు గానీ పై లక్షణాలు ఉన్న పిల్లలను గుర్తించి కంటి డాక్టర్ దగ్గరకు తీసుకొని వెళ్లి వైద్య పరీక్షలను తప్పనిసరిగా చేయించాలని తెలిపారు. కంటి అద్దములను ఉపయోగిస్తే దృష్టిలోపము పరిష్కరించబడుతుందని తెలిపారు. దృష్టి లోపములను నివారించ లేము అని కానీ ఆరు బయట ఆటల వలన, టీవీ, సెల్ ఫోన్ల తక్కువగా ఉపయోగించడం వలన అదుపులో పెట్టుకోవచ్చు అని తెలిపారు.

## ఆలయములో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

**మడకశిర మే 21 సీమ వార్త**



అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని బోర్డ్ మెంబర్ హెచ్ రామాంజనేయులు తెలిపారు. గురువారం అన్నవరంలో ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో కమిటీ మెంబర్ రామాంజనేయులు పాలకమండలి సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా.. దేవస్థానం హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించడం జరిగింది. భక్తులను అన్న ప్రసాదం ఎలా ఉందని అడగడం జరిగింది .అలాగే కళ్యాణ కట్ట సంబంధించిన వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి బోర్డ్ చైర్మన్ , ఈవో , బోర్డు సభ్యులు హెచ్ రామాంజినేయులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అదనపు పథక సమన్వయ కర్త గా వెంకటేష్ నియామకం.

**పెనుగొండ మే 21 సీమ వార్త.**



పెనుగొండ మరియు కదిరి రెవిన్యూ డివిజనల్ అధికారిగా విధులు నిర్వహించి పరిపాలనలో విశేష అనుభవాన్ని సంపాదించారు.తరువాత కడప స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గా పనిచేస్తూ బదిలీపై నేడు ఆయన సమగ్ర శిక్ష కార్యాలయంలో అదనపు ప్రాజెక్ట్ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, సెక్టోరియల్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంధర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ శ్రీ శ్యామ్ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధి, సమగ్ర శిక్ష పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి జిల్లాను ముందజలో ఉంచుతామని తెలియచేశారు.

## పల్లెల్లో దివ్యంగా పిల్లల సర్వే స్పెషల్ డ్రైవ్.

**గోరంట్ల మే 21 సీమ వార్త.**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో దివ్యాంగ పిల్లల సర్వే స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఆంజనేయస్వామి కాలనీ కి చెందిన దివ్యాంగ విద్యార్థి జయరాం కుమారుడు కిషోర్ కు ఎం ఆర్ సి ఆవరణలోని మండల పరిషత్ పాఠశాలలో ఒకటవ తరగతి అడ్మిషన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ టి చైతన్య, ఎంఈఓ జాన్ రెడ్డప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్, సిబ్బంది నాగరాజు, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## పది లో బెస్ట్ 550 పైన ఉత్తీర్ణులైన బలిజ విద్యార్థుల కు ప్రతిభా పురస్కారాలు.

**.... అనంత లో... రాయలసీమ బలిజ సంఘం ఆధ్వర్యంలో 24 న కార్యక్రమాలు.**




**అనంతపురం మే 21 సీమ వార్త:** రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు శ్రీ తొండపునాటి శంకరయ్య గారి ఆధ్వర్యంలో 24-05-26 ఆదివారం ఉదయం 10 గంటలకు అనంతపురం బాలాజి కళ్యాణమండపం శ్రీనివాస్ నగర్ నందు ఉమ్మడి జిల్లాలలో పదవ తరగతిలో 550, 550 పైన మార్కులతో ఉత్తీర్ణులైన బలిజ విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక ప్రతిభా పురస్కార అవార్డులు ప్రధానోత్సవం జరుగును. బలిజ విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ క్రింది పత్రాలను సమర్పించవలసిందిగా కోరడమైనది. 1.పదవ తరగతి ఉత్తీర్ణత మార్కుల జాబితా 2. టి.సి లేక క్యాస్ట్ సర్టిఫికెట్ 3 ఆధార్ కార్డ్ 4. రెండు ఫొటోస్ (పాస్పోర్ట్) .పై వాటిని కింది అడ్రస్ కు పంపవలెను. శ్రీ తొండపునాటి శంకరయ్య గారు ,అధ్యక్షులు , రాయలసీమ బలిజ మహా సంఘం, బాలాజీ కళ్యాణ మండపం, శ్రీనివాస్ నగర్, అనంతపురం వారికి 22-05-26వ తేదీ సాయంత్రం లోపల పోస్టు ద్వారా గాని పర్సనల్ గా గాని అందజేయాలని మరిన్ని వివరాలకై 9866419693, 9247792567, 9490180177, 9550616003, 9440044700 నంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## టిడిపి నుండి వైకాపాలో చేరిక

**మడకశిర మే 21 సీమ వార్త**



వైకాపా సమన్వయకర్త ఈరా లక్కప్ప, స్టేట్ ఎస్ఇసి మెంబర్ వైసి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వైబిహల్లి పంచాయతీ కోడిపల్లి గ్రామం లో టిడిపి పార్టీ నుండి వైఎస్ఆర్సిపి పార్టీలో చేరిన రంగనాథ్, నరేష్, తోపాటు 10 కుటుంబాలు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు వైసి బాలకృష్ణారెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశ్వ తప్ప, రంగనాథ్, రాఘవేంద్ర, శ్రీనివాస్ రెడ్డి ,మారుతి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## పెండింగ్ బకాయిలు చెల్లించాలంటూ నిరసన...



వేతన బకాయిల కోసం నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీలు..

**గాండ్లపెంట, మే21 సీమవార్త....**

హమాలీలకు అందాల్సిన పెండింగ్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి సమీపంలోని పౌర సరఫరా గిడ్డంగి నందు సిఐటియు నాయకులు, హమాలీలు జెండాలు చేత పట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సిఐటియు నాయకులు కేకే రాజారెడ్డి మాట్లాడుతూ పౌర సరఫరా గిడ్డంగి నందు పనిచేస్తున్న హమాలీలకు సంబంధించిన మూడు నెలల వేతనపకాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం హమాలీల సమస్యలు, డిమాండ్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా సెంట్రల్ ఆఫీస్ నాయకుని కలిసిన వైకాపా నాయకులు

**21 సీమ వార్త**



వైకాపా సెంటర్ ఆఫీస్ నాయకుడు చెల్లా మధుసూదన్ రెడ్డిని మండలంలోని వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి చల్లా మధుసూదన్ రెడ్డి హాజరైన సందర్భంగా మండల పరిధిలోని గంగలవాయి పాల్యం పంచాయతీలోని సీనియర్ వైకాపా నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, కదిరేపల్లి కంచప్ప తదితరులు ఉన్నారు.

## గుండెపోటుకు గురై ఉపాధి కూలీ కన్నుమూత...



మృతుడి భౌతికకాయాన్ని సందర్శించిన ఎంపీడీవో తదితరులు

గాండ్లపెంట, మే21 సీమవార్త....

గుండెపోటుకు గురై ఓ ఉపాధి కూలీ మృతిచెందిన సంఘటన గురువారం మండలంలోని గాజులవారిపల్లి లో చోటుచేసుకుంది. మండలంలోని గాజులవారిపల్లికి చెందిన ఉపాధి కూలీ చిన్నకోట్ల గోవిందు (45) గుండెపోటుకు గురై మృతి చెందారు. గ్రామస్తులు, ఉపాధి కూలీలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన చిన్నకోట్ల గోవిందు అనే ఉపాధి కూలీ గురువారం సింగాని వారి పల్లి సమీపంలో జరుగుతున్న సమీపంలో జరుగుతున్న ఉపాధి పనులకు వెళ్లాడు. అక్కడ పనులు చేస్తుండగా ఉన్నపలంగా గోవిందుకు గుండెపోటు వచ్చింది. వెంటనే హడావుడిగా ఇంటికి బయలుదేరారు. అంతలోపే పరిస్థితి విషమించడంతో వెంటనే ఛతగాత్రుని చికిత్స కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గోవిందు కన్నుమూసినట్లు గ్రామస్తులు తెలియజేశారు. మృతుడికి భార్య రమాదేవి, కుమార్తె ఉన్నారు. సంఘటనా విషయం తెలుసుకున్న ఎంపీడీవో రామకృష్ణ, ఈసీ ఆనంద్ గ్రామానికి వెళ్లి మృతుడి భౌతికయాన్ని సందర్శించారు. అనంతరం మృతుడి భౌతికకాయం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. మృతుడికి ప్రభుత్వ పరంగా సాయం అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

## గురుదేవరా విందు కార్యక్రమంలో గుట్ట బాబు

టి సుండుపల్లి మే 21 సీమ వార్త



గురుదేవరా బోనాల సందర్భంగా టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్బర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) పాల్గొన్నారు. టిడిపి యువ నాయకుడు గురిగింజ కుంట మల్లికార్జున నాయుడు ఆహ్వానం మేరకు నిర్వహించిన విందు కార్యక్రమంలో పాల్గొని, వారు అందించిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురిగింజ కుంట చలపతి నాయుడు, గురిగింజ కుంట సహదేవ నాయుడు, గురిగింజ కుంట సుధాకర్ నాయుడు,మేళ్ల బాలచంద్ర నాయుడు, గురిగింజ కుంట మల్లికార్జున నాయుడు, గురిగింజ కుంట హరినాథ నాయుడు,కొటికే సుబ్బరామప్ప నాయుడు, రవీందర్ రాజు, నగేష్ గౌడ్, గాలివీటి ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ టిడిపి నాయకుడి మృతి టిడిపికి తీరని లోటు. రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

మడకశిర మే 21 సీమ వార్త



మండల పరిధిలోని జిల్లెడుగుంట గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు స్టూడియో రాజు మృతి పార్టీకి తీరని లోటని కుంచితి ఒక్కలిగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. టిడిపి నాయకుడు రాజు మృతి చెందాడనే విషయాన్ని తెలుసుకున్న వెంటనే జిల్లెడగుంట గ్రామానికి వెళ్లి భౌతిక కాయానికిభౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రాజు మృతి చెందడం బాధాకరమని ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంచాలి బార్ అండ్ రెస్టారెంట్ అధినేత రవి, నర్సే గౌడ్ టిడిపి నాయకులు హాజరయ్యారు.ద

## బాలుడికి ఆర్థిక సహాయం అందజేత

టి సుండుపల్లె మే 21 సీమ వార్త



మండల పరిధిలోని తిమ్మసముద్రం పంచాయతీ కొత్తపల్లికి చెందిన ఎంపీటీసీ చంద్రకళ 11 ఏళ్ల కుమారుడుకి బోన్ మ్యారో వ్యాధి సోకింది వైద్య ఖర్చుల కోసం వైద్యులు అక్షరాల 30 లక్షల ఖర్చు అవుతుందన్నడంతో ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న ఆమెకు మండల వైస్ ఎంపీపీ కదిరిచేని రెడ్డమ్మ, గురువారం మండల అభివృద్ధి కార్యాలయంలో తనవంతు సహాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆమెకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రాజమ్మ, జనసేన వీర మహిళ నంద్యాల రెడ్డిరాణిలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ పర్యటన

మడకశిర మే 21 సీమ వార్త



శాసనసభ్యులు, టి.టి.డి బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు , మాజీ శాసన మండలి సభ్యులు, తె.దే.పా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి శుక్రవారం 22-05-2026 వ తేదీ ఉదయం 11.30 గంటలకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ కన్వీనర్లు , కో క్లస్టర్ కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహిస్తారు . అనంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కన్వీనర్లు నాగరాజు, ఈరన్న, తిప్పే స్వామి, లక్ష్మీ నరసప్ప, నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కుమారస్వామి, గణేష్, మద్దనకుంటప్ప, నరేష్ కన్నా, తెలిపారు

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

ధర్మవరం రూరల్ మే 21 సీమవార్త :



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ధర్మవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడు తుంపర్తి పరమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి ప్రజలకు చేసిన సేవలను కొనియాడుతూ భారతదేశ ప్రధానిగా అత్యుత్తమ సేవలను అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఐటీ రంగానికి పునాదులు వేసి నూతన సంస్కరణలకు ఆధ్యుడిగా నిలిచిన మహా వ్యక్తి రాజీవ్ గాంధీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివారెడ్డి ,పెద్దన్న, భగవంతు, నారాయణ, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా గడ్డం ముత్యాలప్ప

ధర్మవరం రూరల్ మే 21 సీమవార్త :



పట్టణంలోని రోడ్డు భవనాల విశ్రాంతి గృహమునందు ఇటీవల అనంతపురం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా నియమితులైన డాక్టర్ గడ్డం ముత్యాలపును శ్రీ సత్యసాయి జిల్లా ఏపీ మాల మహానాడు అధ్యక్షుడు మూర్తి, రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షులు జూటూరు మహేంద్ర, మాల మహానాడు సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షులు కోట్ల మల్లికార్జున, కోశాధికారి కురుగుంట గోవిందు విద్యార్థి సంఘం నాయకుడు నరసింహ రావు లక్ష్మీనారాయణ, తీర్థప్రసాద్ కునుతూరు వెంకటేష్ గొట్లూరు వంశీ మాన్నల గోపాల్ గడ్డం నారాయణస్వామి ఆంజనేయులు తదనంతరం నూతనంగా శ్రీ సత్య జిల్లా ఏపీ మాల మహానాడు అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్యే మూర్తి ను ధర్మవరం డివిజన్ మాల మహానాడు నాయకులు ,అనంతపురం జిల్లా డివిఎంసి సభ్యులు డాక్టర్ గడ్డం ముత్యాలప్ప గారు ఘనంగ సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతలుమాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్సీ ఎస్టీల పట్ల జరుగుతున్న దాడులు వివక్షత తదితర అంశాలపై జాతి కోసం సేవ చేస్తామని, ప్రతి సమస్య పైన అందుబాటులో ఉండి తక్షణమే స్పందిస్తామని తెలియజేస్తూ సన్మానించినందుకు గాను అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అన్నవరం నూతన ఆలయ కమిటీ మెంబర్ కు ఘనంగా సన్మానం



మడకశిర మే 21 సీమ వార్త

రాజమండ్రి జిల్లా అన్నవరం సత్యనారాయణ స్వామి నూతన ఆలయ కమిటీ మెంబర్గా ఎంపికైన రామాంజనేయులును గురువారం ఘనంగా సన్మానించారు. మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గం జంబులబండ గ్రామానికి చెందిన రామాంజనేయులును నూతన ఆలయ కమిటీ మెంబర్గా నియమించడంతో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో గురువారం సిబ్బంది నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## శుభ కార్యక్రమములో పాల్గొన్న బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్



మడకశిర మే 21 సీమ వార్త

నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలం చిగమతిగట్ట గ్రామంలో గురువారం మండల ప్రధాన కార్యదర్శి ఉగ్ర గౌడ, కుటుంబంలో జరిగిన ఓ శుభ కార్యక్రమానికి కుంచితి ఒక్కలిగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎమ్ పాండురంగప్ప హాజరయ్యారు. ఉగ్రే గౌడ కూతురు శుభ కార్యక్రమానికి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప, గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప, బీసీ సెల్ అధ్యక్షుడు దాసప్ప పాల్యం నాగరాజు, మల్లీనా మడుగు నారాయణప్ప, చిగమతి కట్ట చంద్రప్ప టిడిపి నాయకులు తదితరులు హాజరయ్యారు..

## కుటుంబాల గణనపై అవగాహన

లేపాక్షి మే 21 సీమ వార్త :




జనగణన జిల్లా నోడల్ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, తాసిల్దార్ సౌజన్య లక్ష్మి తో కలిసి సంస్థాగత కుటుంబా ల సర్వే విషయంపై గురువారం ఘనన సిబ్బందికి, సూపర్వైజర్లకు అవగాహన, సూచనలు ఇవ్వడం జరిగింది.. లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయాలు, ఏపీ రెసిడెన్షియల్ సంస్థలు, సంక్షేమ హాస్టల్లో వంటి సంస్థ గత కుటుంబాలను సర్వే చేయడం జరిగింది. సర్వేలో గుర్తించిన అన్ని సంస్థగా కుటుంబాల సర్వే విజయవం తంగా పూర్తయినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణన సిబ్బంది రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## భూమి పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

-- వేణు మాధవ యాదవ సంఘం నాయకులు

సోమందేపల్లి మే 21 సీమ వార్త



గోరంట్ల మండలంలో గుమ్మయ్యగారిపల్లి సమీపంలో 24 వ తేదీ ఆదివారం శ్రీ కృష్ణుని ఆలయం, కళ్యాణ మండప నిర్మాణంకు భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా రాష్ట్ర యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మంత్రి సవితమ్మ, ఎంపి పార్థసారథి పాల్గొంటున్నట్లు తెలిపారు. మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరాముడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.వి ఆంజనేయులు, మండల కులస్థులకు తదితర ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు దేవా నరసింహులు, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మీనరసింహులు, హరే కృష్ణ యాదవ్ , నరసింహులు యాదవ్,రాజగోపాల్, ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.

## యోగ తోపాటు చిత్రలేఖనం విద్యార్థులుకు ఎంతో అవసరం



- గ్రంథాలయ అధికారి రాము

ధర్మవరం రూరల్ మే 21 సీమవార్త :



యోగాతో పాటు చిత్రలేఖనం విద్యార్థులకు ఎంతో అవసరము అని గ్రంథాలయ ఇన్చార్జ్ అధికారి రాము తెలిపారు. ఈ సందర్భంగా వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాడు ముఖ్య అతిథిగా రీశోర్ పర్సన్ సూర్యనారాయణ, మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ పి ఈ టి హాజరై చిత్రలేఖనము యోగ పై తగు ప్రయోజనములను తెలియజేశారు. యోగా వలన ఆరోగ్యము ,మానసిక, శారీరక, ప్రశాంతత కలిగే ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా యోగా వలన విద్యార్థులలో నైపుణ్యాలు, సృజనాత్మకత పెంపొందిస్తాయని తెలిపారు. చిత్రలేఖనంలో మెలకువలను చిత్రాలను సులువుగా ఎలా గీయవచ్చు అనే అంశాన్ని కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శివమ్మ, రమణా నాయక్, గంగాధర్ పాఠకులు పాల్గొన్నారు

## ఎన్ ఎం యు ఏ ఆధ్వర్యంలో డిపోలో రెండవరోజు గేట్ మీటింగ్, ధర్నా

మడకశిర మే 21 సీమ వార్త

రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రెండు రోజుల సమ్మెలో భాగంగా రెండవరోజు పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఎన్ ఎం యు ఏ డిపో సెక్రెటరీ కరియప్ప ఆధ్వర్యంలో గేట్ మీటింగ్,ధర్నా కార్యక్రమం గురువారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కరియప్ప మాట్లాడుతూ ఆర్టీసీలో నూతనంగా ప్రవేశపెడుతున్న విద్యుత్ బస్సులను ప్రైవేటు కంపెనీకి అప్పగించకుండా ఆర్టీసీ ద్వారా లేదా ప్రభుత్వం ద్వారానే కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహింప చేయాలి, స్త్రీ శక్తి పథకంలో జీరో టికెట్ విధానాన్ని తొలగించి మిగతా వారికి మాత్రమే టికెట్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టాలి, పిఆర్సి కమిటీని వెంటనే నియమించి అయ్యారు వెంటనే ప్రకటించాలి, పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ఇప్పించాలి మరియు తమ యూనియన్ డిమాండ్లను ఉద్యోగుల సమక్షంలో ప్రకటించారు.

## నేడు పట్టణములో జరుగు మాదిగల మహా ర్యాలీని జయప్రదం చేయండి డి హెచ్ పి ఎస్

మడకశిర మే 21 సీమ వార్త



మాదిగ విజయ్ భాస్కర్ మృతి చెంది నెలరోజులు కావొస్తున్న మిస్టరిని చెందించక పోలీస్ ఆరోగ్య శాఖ కాలయాపన చేస్తున్నాయని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాదిగ విజయ్ భాస్కర్ మృతి మిస్టరిని తెల్చే వరకు కారకులకు ఎస్సి ఎస్టీ అట్రాసిటి తో పాటు హత్యా నేరం క్రింద కేసును మార్చి మిస్టరి వెనక దాగివున్నా నింధితులందరిని జైలుకు పంపించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. కావున మాదిగ జాతి హాత్మ గౌరవం కాపాడే ఈ ర్యాలీని జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి మాదిగ జాతి ప్రజలపై కలదని అంచేత మే 22వ తేది ఉదయం 10 గంటలకు మడకశిర పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోవాలని అక్కడినుండి శాంతియుత ర్యాలీ మొదలుపెట్టి ఆర్డివో కార్యాలయం వరకు కొనసాగించి అక్కడ ఆర్డివో కి వినతి పత్రం అందించడం జరుగుతుందన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**– నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు**

**ధర్మవరం రూరల్ మే 21 సీమవార్త :**

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎండి ఇచ్చిన మెమరాండంలోని సమస్యలను పరిష్కారం కొరకు రెండు రోజులు డిమాండ్స్ డే భాగంగా రెండవ రోజున డిపో అధ్యక్షులు గోపాలప్ప ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సత్యసాయి జిల్లా చైర్మన్ ముత్యాలప్ప రీజినల్ నాయకులు ప్రభాకర్ హాజరై సమస్యలను పై వారు మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యుత్ బస్సులను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలి అని ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. శ్రీ శక్తి బస్సులలో జీరో టికెట్టు ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేసి మిగతా ప్రయాణికులకు టికెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని సిబ్బందిపై పని భారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. పిఆర్సి కమిటీలు నియమించి ఐఆర్ ను వెంటనే ప్రకటించాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలు అరియర్స్ లీవ్ ఎన్క్యాష్మెంట్ వెంటనే ప్రకటించాలని తెలిపారు. ప్రయాణికులకు సరిపడా కొత్త బస్సులను వెంటనే కొనుగోలు చేసి అన్ని కేటగిరీల్లో ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు. ఏపీపీ టీడీ ఉద్యోగులను ఈ హెచ్ ఎస్ నుండి మినహాయించి గతంలో ఆర్టీసీ నందు ఉన్న వైద్య సదుపాయమును



అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు ఏఎస్ రావు, నాగప్ప, దుర్గాప్రసాద్, జె ఎస్ రాయుడు, గ్యారేజీ అధ్యక్ష ,కార్యదర్శులు ప్రసాద్, హరికృష్ణ ,డిపో అధ్యక్ష ,కార్యదర్శులు గోపాలప్ప, మధు ,డిపో చైర్మన్ హనుమాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం, డిపో ట్రెజరర్ వైవియన్ రెడ్డి ,సీనియర్ నాయకులు ఎన్సీజీ రావు, ఖాన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# లాప్టాప్ దొంగ అరెస్ట్.. రైల్వే జిఆర్పి పోలీసులు

**ధర్మవరం రూరల్ మే 21 సీమవార్త :**

పట్టణంలోని రైల్వే స్టేషన్లో బుధవారం రాత్రి సమయంలో ట్రైన్ నెంబర్ 12786లో ఎస్ రాజ్ కుమార్ అనే వ్యక్తి బెంగళూరు నుండి హైదరాబాదుకు ప్రయాణిస్తూ వాటర్ బాటిల్ కొనుగోలు కోసం ధర్మవరం ప్లాట్ఫారంపై దిగాడు. తదుపరి వాటర్ బాటిల్ కొనుగోలు చేసిన తర్వాత రైలు ఎక్కి చూడగా తన యొక్క లాప్టాప్ బ్యాగు అందులో ఉన్న లాప్టాప్ పర్సు ఏటీఎం కార్డులు ల్యాప్టాప్ చార్జర్ మొదలైన వస్తువులు గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని జి ఆర్ పి పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేశారు. బాధితుడు చుట్టుపక్కల వెతికినప్పటికీ వస్తువులు కనబడలేదు. ల్యాప్టాప్ పోవడంతో ఆందోళన చెంది, తన ఉద్యోగం కోల్పోతాననే మనోవేదనతో ఉంటూ వెంటనే డ్యూటీలో



ఉన్న ధర్మవరం జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ చాంద్ బాషా కు, వారి సిబ్బంది శివయ్య, ఎం. శరత్ కుమార్, భాస్కర్లకు విషయం తెలియజేసినాడు. వారు వెంటనే సమయస్ఫూర్తితో స్పందించి, పిర్యాది చెప్పిన బ్యాగ్ గుర్తులతో దొంగను పట్టుకొని, పోయిన బ్యాగ్తో పాటు ల్యాప్టాప్, ఇతర వస్తువులను రికవరీ చేసి బాధితునికి అప్పగించి, అతని ఉద్యోగ భద్రతకు సహకరించినారు. అలాగే, సరైన సూచనలు ఇచ్చి వెంటనే రికవరీ చేయించిన ఐ ఆర్ పి హారూన్ భాషా కు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చాంద్ బాషా, శివయ్య, ఎం. శరత్ కుమార్, భాస్కర్లు సరైన సమయంలో స్పందించి విధి నిర్వహణలో చురుకుదనంతో చూపినందుకు ఐ ఆర్ పి హారూన్ భాషా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, వారికి మంచి రివార్డ్ మంజూరు చేయవలెనని పై అధికారులకు సిఫారసు చేశారు.

# నాయకులు నిత్యం ప్రజల్లో ఉండాలి

**– ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

**లేపాక్షి మే 21 సీమ వార్త :**

హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలు మేరకు లేపాక్షి మండలం తెలుగు దేశం పార్టీ ఆధ్వ ర్యంలో గురువారం కొండూరు పంచా యతి నాయనపల్లి పంచాయతీ కు సంబందించిన తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకుల తో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కార్యా లయం నుండి నంద మూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయ కులు సురేంద్ర, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమ న్వయకర్త పావులూరి శ్రీనివాసరావు, వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ నాయకులు ఉద్దేశించి మాట్లా డుతూ పంచాయతీ లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చర్చిస్తూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలు సుకుని త్వరతగతిన పూర్తి చేసే దిశగా చర్యలు చేపడతా మన్నారు. రాబోవు నాలుగు నెలల కాలంలో స్థానిక సంస్థలు నిర్వహించే ఆలోచనలో ప్రభు త్వం ఉంది. కాబట్టి ఎవరైతే తెలుగుదేశం పార్టీలో ఉన్న ముఖ్య నాయకులు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కరి స్తూ కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రజలు ఎమ్మెల్యే పట్ల నాయకులు మీద ఒక విశ్వాసం నమ్మకం ఉంచారు. ఆ నమ్మ కాన్ని ఉమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కా రానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలియజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లేపాక్షి మండలం కన్వీనర్ అభిలాష్, ఏపీ టూరిజం డైరెక్టర్ జయప్ప, జిల్లా అధికారప్రాతినిధి ఆనంద్, వీరశేఖర్,మాజీ సర్పంచ్ సిద్దార్థ్,



లక్ష్మినారాయణరెడ్డి, సదాశిరెడ్డి మాజీ ఎంపీటీసీలు, నాగరాజు, భాస్కర్ రెడ్డి, రెడ్డి,అశ్వర్థప్ప, సిద్దలింగప్ప, శివప్ప, వెంకటేష్,తిరుమలేష్, కార్తీక్, మల్లికార్జున, శ్రీనా,ఆనంద్, మహేష్, రామాంజి, జయరామ్, బాలు,అనిల్, ప్రసాద్, కొండూరు, నాయనపల్లి పంచా యతీ అధ్యక్షులు వెంకీ, వెంకటరెడ్డి నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## నిద్రగట్టలో ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు



**అమరాపురం మే 21 సీమవార్త**

మండల పరిధిలోని నిద్ర గట్ట గ్రామంలో రెవెన్యూ సమస్యలను గ్రామ స్థాయిలోనే వేగంగా పరిష్కరించేందుకు ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనల ప్రత్యేక కార్యక్రమానికి గురువారం తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీవో రామారావు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, మండల సర్వేయర్ పుట్టరాజు, గ్రామ రెవెన్యూ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా... గ్రామాలలోని రెవిన్యూ సమస్యలను పరిష్కరిస్తూ రెవెన్యూ వివాద రహిత గ్రామాలుగా మార్చడం,భూ సమస్యలను ఒక నెలలో పరిష్కరించడం,పదేపదే వచ్చే ఫిర్యాదులను తగ్గించడం ప్రజలకు వారి గ్రామంలోనే రెవెన్యూ సేవలు అందించడం,భూ రికార్డుల ఖచ్చితత్వం మరియు పారదర్శకత పెంచడం,మండలంలో నెలకు ఒక గ్రామంఎంపికకుప్రతి గురువారం గ్రామ సందర్శనతహశీల్దార్, ఎంపీడీవో, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొనడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నిద్రగట్ట గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలు భూ సమస్యల వినతులను రైతుల నుండి స్వీకరించారు.

## లైంగికంగా వేధిస్తున్నాడంటూ వ్యక్తిపై మహిళ ఫిర్యాదు.

**... విచారణకై వస్తే దాడి చేసి కొట్టారని పోలీసులకు ఫిర్యాదు.**



**గోరంట్ల మే 21 సీమ వార్త.**

ఏడాది కాలం క్రితం భర్త చనిపోయి ఒంటరి జీవితం సాగిస్తూ కుటుంబ జీవనం కోసం అంగడి నిర్వహించుకుంటూ ఉన్న సమయంలో గత ఆరు నెలలుగా రవి అనే వ్యక్తి లైంగికంగా వేధిస్తున్నాడని బూతులు గ్రామానికి చెందిన తలారి సరస్వతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. బూదిలి గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి ఆరునెల కాలంగా తనను లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తూ వేధింపులకు గురి చేస్తున్నాడని అందులో భాగంగా గురువారం మా ఇంటికి వచ్చి నానా దుర్భాషలాడుతూ లొంగదీసుకోవడానికి ప్రయత్నించాడని ఈ సంఘటనను స్థానిక పంచాయతీకి చెందిన టిడిపి నేత నాగే నాయక్ కు తెలియజేశానని ఆయన గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చి కన్వీనర్ కు జరిగిన విషయం చెప్పాలని సూచించడంతో ఆ పార్టీ కార్యాలయం చేరుకున్నారని అంతలోనే రవి మరియు ఆయన భార్య అంజలి లు అక్కడ చేరుకొని ఒక్కసారిగా నాపై తీవ్రంగా దాడి చేశారని పోలీసులకి ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. అయితే మరోవైపు ఫిర్యాదు ఇచ్చిన తలారి సరస్వతి సోదరుడు టిడిపి కార్యాలయం కు వచ్చి రవి పై తీవ్రంగా దాడి చేసినట్లు బాధితుడు రవి మరో ఫిర్యాదు పోలీసులకు అందజేసినట్లు సమాచారం. ఈ సంఘటనపై స్థానిక సీఐ శేఖర్ మాట్లాడుతూ ఇరు వర్గాలు ఫిర్యాదు చేసుకున్నారని ఈ ఫిర్యాదులపై శుక్రవారం విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

## చెరువులో అక్రమంగా మట్టి ఇసుక త్రవ్వకం

**అమరాపురం మే 21 సీమవార్త**

మండల పరిధిలోని అమరాపురం పెద్ద చెరువులో మట్టి ఇసుక త్రవ్వకాలు అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్నట్లు స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.





చెరువులో ఇసుకను జెసిబి ల ద్వారా త్రవ్వకాల జరిపి తోలుతున్నారని సమాచారం. అది కూడా ఒక్కొక్క ట్రాక్టర్ లోడు 4వేల నుంచి 5వేల వరకు కూడా అమ్ముకున్నట్టు అధికారులకు సమాచారం అందింది. అయితే సంబంధిత ఇరిగేషన్ అధికారులు నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా చెరువులో ఇసుకను తోలుతున్నారని సంబంధించిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని స్థానిక ప్రజలే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఇసుకను అక్రమంగా తోలుతున్నందున చర్యలు తీసుకోవాలని ప్రజలుకోరుచున్నారు. రైతులు తమ తోటలకు మట్టితోలుకొనే సమయంలో ఎలాంటి వివాదం రాలేదని ప్రస్తుతం కొందరు ఇసుకను అనుమతి లేకుండా సమీప కర్ణాటక ప్రాంతానికి తోలడం ద్వారా సమస్యలు తలేత్తినట్లు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## జనగణన నూరు శాతం పూర్తి చేయాలి. తహసిల్దార్ చంద్రశేఖర్

**మడకశిర మే 21 సీమ వార్త**

జన గణన నూరు శాతం పూర్తి చేయాలని నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండల తహసిల్దార్ చంద్రశేఖర్ తెలిపారు . గురువారం మండల స్థాయిలో ఎనో మీటర్స్, సూపర్వైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు .సమావేశంలో తహసిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ ప్రాముఖ్యత, పెండింగ్ బ్లాక్, పెండింగ్ సైనిక్, పాపులేషన్ ఎన్రోచ్మెంట్ నిర్వహణ , డోర్ లాక్ ఇంటిపై సమగ్రంగా సూచనలు ఇవ్వడమైనది. సెన్సెస్ ప్రక్రియను 100% పూర్తి చేయుటకు ప్రతి ఎన్ని మీటర్, సూపర్వైజర్,తమ పరిధిలోని అన్ని ఇండ్లను మరోసారి పరిశీలించి ఎక్కడైనా వివరాలు మిస్ అయితే వెంటనే నమోదు చేయాలని ఆదేశించడమైనది. అలాగే గ్రామ స్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు కూడా ప్రత్యేక పరిశీలన చేపట్టి సెన్సెస్ చేయని ఇండ్లను గుర్తించి నమోదు పూర్తిచేయుటకు సహకరించాలని సూచించడమైనది.



## పరిశ్రమల కొరకు భూ సేకరణ నిలుపుదల చేయాలని తహశీల్దార్ కు వినతి



**మడకశిర మే 21 సీమ వార్త**

మండల పరిధిలోని గౌడనహళ్లి గ్రామపంచాయతీ జమ్మనపల్లి గ్రామంలో పరిశ్రమలకు భూ సేకరణ ఆపాలని గురువారం తహసిల్దార్ కు ఆ గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశార. వివరాలకు వెళితే మండల పరిధిలోని గౌడనహళ్ళి పంచాయతీ పరిధిలో ని జమ్మానిపల్లి, తురకవాండ్ల పల్లి, గ్రామాల నుండి ఏపీఐఐసీవారు పరిశ్రమల కొరకు రెండు గ్రామాల నుండి భూ సేకరణ చేస్తున్నారు. మాకు ఉండేది కొద్ది భూమి సన్న కారు రైతులు ఎక్కువ గా గొర్రెలు మేకలు పాడి పశువుల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతూ వ్యవసాయ పనులు చేసుకుని జీవనోపాధి పొందుతున్నాము. గ్రామానికి అతి తక్కువ సమీపంలో భూసేకరణ చేస్తున్నారు. దయచేసి మా యొక్క భూములు పరిశ్రమల కొరకు వెళ్లకుండా నిలుపుదల చేయాలనీ మడకశిర మండల తహసీల్దార్ కు రైతులు గ్రామస్తులు వినతిపత్రం అందించారు.

## జిల్లా మాలమహానాడు సంఘం జిల్లా న్యాయ సలహా (లీగల్ అడ్వైజర్)గా హేమావతి క్రిష్ణమూర్తి ఎంపిక

**మడకశిర మే 21 సీమ వార్త**

సత్యసాయి జిల్లా మాల మహానాడు సంఘం జిల్లా న్యాయ సలహా సంఘం అధ్యక్షుడిగా హేమావతి కృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ నన్ను నియమించి నందుకు 32మండలాల మా కుటుంబ సభ్యులకు నమస్కరిస్తూ.. నా పై నమ్మకం తో ఈ బాధ్యతను అప్పగించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా మన మాల కుటుంబ సభ్యులకు చట్టపరంగా ఏవయినా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేస్తూ ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



## అర్హులకు విరివిగా రుణాలు అందించాలి.

-మొదటిపేజీ తరువాయి

తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్ హెచ్ జి లకు రుణాల మంజూరు లక్ష్యంలో ప్రగతిని సాధించాలన్నారు. ప్రధానమంత్రి ముద్ర రుణాలకు సంబంధించి 2025-26లో 56 ,81 8 గాను 8 6 3 .6 కోట్లు లక్ష్యానికి గాను 42 8 2 8 మందికి సుమారు రూ. 7 9 5 3 5 కోట్లు ఈ సంవత్సరం మార్చి 31 నాటికి రుణాలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మిగిలిన లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. రుణాల మంజూరులో ఎలాంటి పురోగతి లేని బ్యాంకర్లకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించమన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద 63 30 మంది దరఖాస్తులు అందించగా, అందులో 33 31 దరఖాస్తుల మంజూరు కాగా 67.22కోట్లరూపాయలుపంపిణీ చేయడం జరగగా, మరో 27 28 మందికి 43. 59 కోట్లు వారి ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏవైనా పెండింగులు ఉంటే గ్రౌండింగ్ చేసి మంజూరు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు బ్యాంకుల్లో మంజూరు కానీ దరఖాస్తులను ఎస్ బి ఐ కు బదిలీ చేయాలని ఆదేశించారు. అంతేగాక బ్యాంకర్ల స్థాయిలో వివిధ కారణాల వల్ల పెండింగ్ ఉన్నచో వెంటనే రుణాల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ, ఎల్డీఎంలు కలిసి పెండింగ్ దరఖాస్తులకు రుణాల పంపిణీ కోసం దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఐదువేలకు పైగా ఉన్న గ్రామాలకు సంబంధించి బ్యాంకులు లేని గ్రామాల్లో బ్యాంకులను ఏర్పాటు చేయాలని, ప్రతిపాదించిన గ్రామాల్లో అవకాశం ఉన్నచోట బ్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. పీఎం స్వానిధి పథకం కింద అధికారులు బ్యాంకులకు దరఖాస్తులను అందజేయడం జరగగా, బ్యాంకుల్లో పెండింగ్ ఉన్నాయని, అర్హత ఉన్న వాటికి రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. పీఎంఈజీపీ కింద వచ్చిన దరఖాస్తులలో పెండింగ్ ఉన్న దరఖాస్తుల్లో నిబంధనలకు అనుగుణంగా ఉన్న దరఖాస్తులను పీఎంఎఫ్ఎంఈ కింద వాల్యూ ఎడిషన్ ఏర్పాటు కోసం పంపించాలన్నారు. డిఆర్డీఏ పిడి, మెప్మా పిడి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, హార్టికల్చర్ అధికారులు వారి పరిధిలో ఆయా పథకాలకు బ్యాంకుల వారిగా పంపించిన వివరాలను పూర్తి స్థాయిలో అందించాలన్నారు. పలువురు బ్యాంకర్లు లక్ష్యాలను చేరుకోవడంలో పురోగతి తక్కువగా ఉందని, వెంటనే పురోగతి తీసుకురావాలని ఆదేశించారు. బ్యాంకర్లు ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం శ్రీనివాసులు ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఏడిసిసి జిల్లా పరిశ్రమల శ్రీనివాసరావు, డిఆర్డీఏ పిడి శైలజ, పశు సంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఆయా బ్యాంకుల అధికారులు, ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక నెల.. ఒక గ్రామం.. నాలుగు విజిట్ లు..!!




అనంతపురం, మే 21 సీమ వార్త

వజ్రకరూరు మండలంలోని రాగులపాడు గ్రామంలో గురువారం ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా రైతులు, ప్రజల నుంచి పలు సమస్యలను జాయింట్ కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకుని వినతిపత్రాలను స్వీకరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం తనిఖీ :**

అనంతరం ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉరవకొండ మండలం రాచర్ల గ్రామానికి సంబంధించిన డిఎల్ఆర్ ఇంట్రెస్ట్ ' మాడ్యూల్ యొక్క వ్యక్తిగత ధృవీకరణ చేపట్టారు.

## బాలల హక్కుల పరిరక్షణకు సమిష్టిగా కృషి చేద్దాం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం 18 ఏళ్ల లోపు చిన్నారుల విద్యా, వైద్యం కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన జీవించే, అభివృద్ధి చెందే, రక్షణ పొందే, భాగస్వామ్యపు హక్కులను ప్రతి బిడ్డకూ అందేలా చూడాలన్నారు. ఉమ్మడి అనంతపురం, పుట్టపర్తి జిల్లాల్లో బాల్య వివాహాల నమోదు ఎక్కువగా ఉందని, వీటిని అరికట్టేందుకు జీవో నెం. 39 ప్రకారం నియమితులైన నిరోధక అధికారులు పటిష్టంగా పని చేయాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. సంక్షేమ హాస్టళ్లలో పిల్లలతో స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలి. వారి విద్యా, ఆరోగ్యం, వ్యక్తిగత భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు సెల్‌ఫోన్లు, బైకులు, మత్తుపదార్థాలకు దూరంగా ఉండేలా చూడాలి. ప్రతి హాస్టల్‌లో బాలల హెల్ప్‌లైన్ నంబర్ 1098, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వివరాలను ప్రదర్శించాలి. విద్యార్థుల కోసం సలహా/ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయాలి. జిల్లాలో 14 ఏళ్ల లోపు బాలకార్మికులు లేకుండా గుర్తించి, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలి. బాలల చట్టాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. విద్యా, సంక్షేమ, ఐసీడీఎస్ అధికారులు ప్రత్యేక చొరవతో సమన్వయం చేసుకొని పనిచేయాలి. మీడియాలో వచ్చే బాలల సమస్యల కథనాలపై తక్షణమే స్పందించి వాస్తవాలను కలెక్టర్, కమిషన్ దృష్టికి తీసుకురావాలి. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ కొండయ్య, సిడబ్ల్యుసి చైర్మన్ రామలక్ష్మి, ఐసిడిఎస్ పీడీ ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, సంక్షేమ శాఖ అధికారులూ పాల్గొన్నారు.

## సినీ హీరో సుమన్ ను అభినందించిన... రాయల్ మురళి.



అనంతపురం మే 21 సీమ వార్త.

ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ అండ్ థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గా సుమన్ తల్వార్ నియమితులైన సందర్భంగా మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మాజీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రాయల్ మురళి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కరోనా కాలంలో... ప్రశ్నించిన వారిపై "పంకా" నేతలు పగ సాధించారు.

-మొదటిపేజీ తరువాయి

వేధిస్తారని చెప్పేందుకు సుధాకర్ మరణం సాక్ష్యంగా నిలిచిందన్నారు. కేవలం ఒక్క సుధాకర్ మాత్రమే కాకుండా ఎంతో మంది దళితుల్ని పొట్టన పెట్టుకున్నారన్నారు. వందలాది మంది పై దాడులు, అకృత్యాలు జరిగాయన్నారు. అందుకే 2024ఎన్నికల్లో ఎస్సీలంతా వైసీపీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. దళితులకు ఆత్మగౌరవం, సంరక్షణ కూటమి పాలనలో ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# మల్కాజ్ గిరి మునిసిపల్ సమస్యలపై సమీక్ష

**నాగోల్ :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై స్వాగత్ గ్రాండ్, నాగోల్లో జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈటల మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎంపీ గా ఉన్నారు. ఈ మల్కాజగిరి నియోజకవర్గం సమస్యలమీద సంపూర్ణ అవగాహన ఉంటుంది. అదే కాక వారే ప్రస్తుతం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ గా కూడా ఉన్నారు. మల్కాజ్గిరి మున్సిపాలిటీ కార్పొరేషన్ కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్. అంతే కాకుండా కొన్ని మున్సిపాలిటీలు, కొన్ని గ్రామాలు కూడా ఇందులో కలవడంతో అనేక రకాల సమస్యలు ఉన్నాయని ఆయనను కలిసినప్పుడు వివరించామని అన్నారు. సీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ కార్పొరేటర్లు, అన్ని పార్టీల ముఖ్య నాయకులతో సంపూర్ణ సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ముఖ్యంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల ఉత్పన్నమవుతున్న ప్రజల ఆరోగ్య సమస్యలు, ఇబ్బందులపై చర్చ జరిగింది. ముఖ్యమంత్రి కి ఈ సమస్యపై పూర్తి అవగాహన ఉంది, దీనికి శాశ్వత పరిష్కారం అవసరం. అన్ని పార్టీల, అన్ని ప్రాంతాల సహకారంతోనే డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వతపరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. అధికారులకు అన్ని సమస్యలు పూర్తిస్థాయిలో తెలియకపో వచ్చు కాబట్టి ప్రజాప్రతినిధులుగా మేమంతా సమస్యలను పరిష్కరిస్తాము. గుర్రపుడెక్క సమస్యలు, చెరువులకు మురుగు నీళ్లు చేరడం, కెమెరాలు లేకపోవడం, దొంగతనాలు, సెంట్రల్ లైట్స్,



తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చ జరిపాము. ఈ కార్పొరేషన్ అభివృద్ధికి నిధుల కొరత లేకుండా పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలి. రాజకీయాలు వేరైనా డెవలప్మెంట్ అనేది అందరి బాధ్యత . రోజు చర్చించిన అన్ని సమస్యలను నిధుల కొరత లేకుండా పరిష్కరించాలని కోరుతున్నాను. జవహర్ నగర్ మాత్రమే కాకుండా మచ్చ బొల్లారం సహా అనేక చిన్న చిన్న డంపింగ్ యార్డ్ల వల్ల కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అన్ని చిన్న డంపింగ్ యార్డ్లను స్టడీ చేసి శాశ్వత పరిష్కారం తీసుకొస్తామని హామీ ఇస్తున్నాను. అఖిలపక్ష సహకారంతో తప్పకుండా ఈ సమస్యలపై పరిష్కారం చేస్తామని అన్నారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

**చెక్‌పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.జానకి,**

**మహబూబ్ నగర్ :** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టులను జిల్లా ఎస్పీ డి.జానకి, గురువారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని సూచించారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో ప్రత్యేక అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో గోవుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అన్ని చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్‌జిల్లా మార్గాల్లో వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. స్టేషన్‌లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని, ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని



సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ రైతులకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ, రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టరాదని సూచించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వలన వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉండటంతో పాటు రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా రైతులు రహదారులను వినియోగించే ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని రోడ్లకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాల్లోనే ఆరబెట్టుకోవాలని కోరారు. ఈ సందర్భనలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్, మిడ్జిల్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా.. ధాన్యం కుప్పలే..

**నిర్మల్ :** ధాన్యాన్ని అమ్ముకొనేందుకు అన్నదాతలు అరిగోస పడుతున్నరు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోయాయి. రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడంతోపాటు ఆయా శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం రైతులకు శాపంగా మారుతున్నది. 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో 30 శాతానికి మించి కొనుగోళ్లు జరగలేదు. కొన్ని చోట్ల పేరుకే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా.. నేటికీ ఒక్క బస్తా కూడా కోనుగోలు చేయలేదు. దీంతో జిల్లాలో ఎక్కడ చూసినా ధాన్యం కుప్పలే కనిపిస్తున్నాయి. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఈ యాసంగిలో 1,17,085 ఎకరాల్లో వరి సాగవగా.. 1.83 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగా ఇప్పటి వరకు 295 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా.. ఇప్పటివరకు 205 కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నారు. మిగతా సెంటర్లను ప్రారంభించినప్పటికీ హమాలీల కొరత కారణంగా కొనుగోళ్లు జరపడం లేదు. ధాన్యం సేకరణ లక్ష్యం 1.83 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఇప్పటివరకు 47,136 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. ఇంకా.. 1,35,864 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. జిల్లా వ్యాప్తంగా కోనుగోళ్లను ప్రారంభించి దాదాపు 20 రోజులు అవుతున్నా.. ఇప్పటి వరకు కేవలం 30 శాతం ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.112 కోట్లను రైతులకు చెల్లించాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.42 కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేశారు. అంటే



ఇంకా రూ.70 కోట్ల వరకు రైతులకు చెల్లించాలి.

**పేరుకుపోయిన వడ్ల కుప్పలు**

ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో ఎటు చూసినా వడ్ల కుప్పలే దర్శనమిస్తున్నాయి. కొనుగోలు సెంటర్ల వద్ద రైతులు వడ్లను తీసుకొచ్చి కుప్పలుగా పోశారు. ఒకవైపు ఉరుములు మెరుపులతో వాతావరణం ఒక్కసారిగా మారిపోతుండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. దీంతో రైతులు వడ్ల కుప్పలపై టార్పాలిన్లను కప్పి పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. పక్షం రోజులుగా ఇక్కడి సెంటర్‌కు వడ్లను తీసుకొచ్చామని, ఇప్పటి వరకు ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదని నిర్మల్ మండలం ముజ్గి గ్రామానికి చెందిన రైతులు వాపోతున్నారు. ఎప్పుడు కొంటారోనని ఎదురుచూస్తూ రోజుల తరబడి వడ్ల కుప్పల వద్దనే పడిగాపులు కాస్తున్నారు. అకాల వర్షాల ముప్పుతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. హమాలీల కొరత కారణంగా కొనుగోళ్లు చేపట్టలేకపోతున్నామని నిర్వాహకులు పేర్కొంటున్నారు. కనీసం గన్నీ బ్యాగులైనా ఇస్తే తామే వడ్లను నింపుకుంటామని రైతులు మొర పెట్టుకున్నా.. కొన్నిచోట్ల కేంద్రాల నిర్వాహకులు బ్యాగులు ఇవ్వడం లేదు. మరోవైపు వడ్లను తరలించేందుకు లారీల కొరత ఉన్న కారణంగా కావాలనే కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇబ్బడి ముబ్బడిగా వస్తున్న ధాన్యాన్ని మిల్లర్లు తీసుకొనేందుకు వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం. ఇలా అనేక రకాల కొర్రీలతో కొనుగోలు ప్రక్రియ మందకొడిగా సాగుతున్నది. గత కేసీఆర్ హయాంలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ రాలేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచే కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని రైతులు మండిపడుతున్నారు.

**నిర్మల్ జిల్లాలో..**

ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం : 1.83 లక్షల మెట్రిక్ టన్నులు
కొనుగోలు చేసింది : 47,136 మెట్రిక్ టన్నులు
కొనాల్సింది : 1,35,864 మెట్రిక్ టన్నులు

## వైభవంగా సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం

**భూపాలపల్లి :** సరస్వతి అంత్య పుష్కరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పుష్కరాల తొలి రోజు గురువారం ఉదయం 5.43 గంటలకు పవిత్ర సంగంలో తొలి పుష్కర స్నానం నిర్వహించారు. ఈ పుణ్యస్నానాన్ని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములు, ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు ఆచరించారు. అలాగే భూపాలపల్లి, రంగారెడ్డి నియోజకవర్గాల శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి పుష్కర స్నానంలో పాల్గొన్నారు. పుష్కరాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. భద్రత, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, రవాణా వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ పుణ్యకాలంలో భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా పుష్కర స్నానాలు నిర్వహించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు

